بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡم    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 1

సంచిక 16

వార్షిక చందా 300/-రూ॥

వార పత్రిక
# బదర్
ఖాదియాన్

The Weekly
BADAR
Qadian
TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

17 రమజాన్ 1437 హి.ఖ,    23 ఎహ్సాన్ 1395, హి.శ,    23 జూన్ 2016

## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మొమినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**అల్లాహ్ తాలా స్వయంగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణతో విముక్తిని అనుసంధానం చేసినప్పుడు. పటిష్ట ఆధారం గల ఈ సూక్తులను వీడి కేవలం అనుమానంతో కూడిన సిద్ధాంతం వైపు పరుగెత్తడం నమ్మక ద్రోహమే అవుతుంది. ఎవరి హృదయాలు దాంబిక వ్యాధితో కూడినవో వారే అనుమానముల వైపు పరుగిడుదురు.**

**ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

(۱۵) قولہ تعالیٰ اَلَمۡ یَعۡلَمُوۡۤا اَنَّہٗ مَنۡ یُّحَادِدِ اللّٰہَ وَرَسُوۡلَہٗ فَاَنَّ لَہٗ نَارَ جَہَنَّمَ خَالِدًا فِیۡہَا ؕ ذٰلِکَ الۡخِزۡیُ الۡعَظِیۡمُ (الجزو نمبر ۱۰ سورۃ توبہ)

**15) అనువాదము:** అల్లాహ్ అతని ప్రవక్తకు విరుద్ధముగా వున్న వారికి నరకాగ్ని లభించును దానిలో అతడు వుండుననని ఇది గొప్ప అవమానమని వారికి తెలియదా? (అత్తౌబా:63)

ఇప్పుడు చెప్పండి మియాం అబ్దుల్ హఖీం ఖాన్ ఈ సూక్తిపై మీ అభిప్రాయం ఏమిటి? అల్లాహ్ తాలా యొక్క ఈ ఆదేశాన్ని స్వీకరించెదవా? లేకా దైర్యంను ప్రదర్శించుతు ఈ సూక్తులలో తెలిపిన అపకార శపథమును నీ తలపై వేసుకొందువా?

(۱۶) قولہ تعالیٰ وَاِذۡ اَخَذَ اللّٰہُ مِیۡثَاقَ النَّبِیّٖنَ لَمَاۤ اٰتَیۡتُکُمۡ مِّنۡ کِتٰبٍ وَّحِکۡمَۃٍ ثُمَّ جَآءَکُمۡ رَسُوۡلٌ مُّصَدِّقٌ لِّمَا مَعَکُمۡ لَتُؤۡمِنُنَّ بِہٖ وَلَتَنۡصُرُنَّہٗ ؕ قَالَ ءَاَقۡرَرۡتُمۡ وَاَخَذۡتُمۡ عَلٰی ذٰلِکُمۡ اِصۡرِیۡ ؕ قَالُوۡۤا اَقۡرَرۡنَا ؕ قَالَ فَاشۡہَدُوۡا وَاَنَا مَعَکُمۡ مِّنَ الشّٰہِدِیۡنَ (الجزو نمبر ۳/۱۷)

16) **అనువాదము**: అల్లాహ్ ప్రవక్తల ద్వారా ప్రజలతో ప్రమాణము చేయించిన (సందర్భమును జ్ఞాపకము చేసుకొనుము) నేను పవిత్ర గ్రంధము, జ్ఞానము, మీకు ఉపదేశించిన తరువాత ఒక ప్రవక్త వచ్చి మీకున్న జ్ఞానమును "నేను సమగ్రము చేయుదును" అన్నప్పుడు మీరతనిని విశ్వసించి అతనికి సహాయము చేయుము. ఇంకను అతడు ఇట్లు అనెను. "ఈ విషయమును నేను మీపై మోపిన బాధ్యతను స్వీకరించుచున్నారా?". వారిట్లనిరి. "మాకు అంగీకారమే" అతడు అనెను, "సాక్షిగా నుండుము. నేను సాక్షులలో ఒకనిగా మీతో నుందును"(ఆలె ఇమ్రాన్: 82)

ప్రవక్తలు వారి వారి సమయంలోనే పరమపదించిరి. ఈ ఆదేశము అనగా ఎప్పుడైన ఆ ప్రవక్త అవతరించినప్పుడు మీరు వారిని తప్పకుండా స్వీకరించుము. లేనిచో మీరు తప్పకుండా సమాధానమివ్వవలసి యుండును. అని ప్రతి ప్రవక్త యొక్క సమాజంనకు ఆదేశించడమైనది. అర్ధ మౌల్వి వలన విశ్వాసం ప్రమాదంలో పడినట్లు, మియాం అబ్దుల్ హఖీం ఖాన్ కేవలం వాడిపోయిన ఏకేశ్వరోపాసనం వలన సగటు మానవుడు విముక్తి పొందగలడా? అలా అయినచో మరి అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ను విశ్వసించకుండా కేవలం దైవత్వంను విశ్వసించిన వారితో ఎందుకు సమాధానంను ఆశించుచున్నాడు.

ఇదియే గాకుండా తౌరాత్ లోని ఇస్తస్నా అధ్యాయములోని 17వ విభాగంలో ఒక సూక్తి ఇలా గలదు: ఏ వ్యక్తి అయితే చివరి కాలపు ప్రవక్తను విశ్వసించడో నేను అతనితో ప్రతికారం తీర్చుకొందును. కావున కేవలం దేవుడిని విశ్వసించినచో చాలు అనుకున్నప్పుడు మరి ఇలాంటి ప్రతి కారం ఎందుకు? దేవుడు తన వాక్కును మర్చిపోయినాడా? నేను మిక్కిలి ఆధారం కొరకు పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులు గాకుండా ఇతర సూక్తులను ప్రవేశపెట్టడం జరిగినది. లేనిచో పవిత్ర ఖుర్‌ఆన్‌లోనే ఇందుకు సంబంధించిన అనేక సూక్తులు గలవు. అంతేగాకుండా పవిత్ర ఖుర్‌ఆన్ కూడ ఈ సూక్తులతోనే ప్రారంభమగుచున్నది. اِھۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِیۡمَ صِرَاطَ الَّذِیۡنَ اَنۡعَمۡتَ عَلَیۡہِمۡ ☆ అనగా ఓ మా ప్రభువా ! నీవు నీ అనుగ్రహమును, బహుమానములను అందించిన ప్రవక్తల, సందేశహరుల మార్గములో మమ్ము కూడ నడుపించుము.

ఇప్పుడు ఈ సూక్తిని చూడుము. ప్రతి రోజు ఐదు పర్యాములు నమాజ్‌లలో చదువుతూ ఉంటాము. దేవుని ఆధ్యాత్మిక బహుమానములైన, దైవప్రేమ, దైవ అవగాహన కేవలం ప్రవక్తలు, సందేశహరుల వలనే మనకు లభించును. మరే విధముగా మనకు లభించవు. మియాం అబ్దుల్ హఖీం ఖాన్ నమాజ్‌లు చేయుచున్నాడో? లేదో? కూడ నాకు తెలియడం లేదు. ఒకవేళ చదువే వాడే అయినచో ఈ సూక్తి యొక్క అర్ధం తెలువకుండా ఉండదని నా భావన, ఒకవేళ వారి దృష్టిలో కేవలం దేవున్ని విశ్వసించడమే చాలినచో నమాజ్‌లు సల్పవలసిన అవసరం ఏమున్నది?. నమాజ్ అనునది ప్రవక్త గారి ఆరాధనలలో ఒక రకమైన ఆరాధన, ప్రవక్తను అనుసరించ వలసిన అవసరం లేనప్పుడు మరి వారు నేర్పిన నమాజ్‌ను ఎందుకు సల్పుచున్నారు. అతని దృష్టిలో బ్రహ్మను ఆరాధించేవారు కూడ విముక్తిని పొందెదరు. వారు కూడ నమాజ్‌లు సలుపుచున్నారా? వాస్తవానికి అతని దృష్టిలో ఒక వ్యక్తి ఇస్లాం నుండి భ్రష్టత్వంను స్వీకరించిన తరువాత కూడ కేవలం అతని వాడిన దైవత్వ సిద్ధాంతము వలన కూడ విముక్తి పొందగలడు. ☆ అదే విధముగా యూదులు, క్రైస్తవులు, ఆర్యులు మొదలగు వారందరు కూడా ఇస్లాంను తిరస్కరించినను, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో శత్రుత్వం కల్గినవారు కూడ కేవలం ఏకేశ్వర వాదం కల్గినందునే విముక్తి పొందెదరనే నమ్మకం గలదు. అలా అయినచో దాని అర్ధం, నమాజ్ వృధా, ఉపవాసములు నిష్ప్రయోజనమైనవి. కాని ఒక విశ్వాసికి కేవలం ఈ ఒక్క సూక్తియే చాలును. దీని ఈ సూక్తి ద్వారనే మనకు తెలియునది ఏమనగా ఆధ్యాత్మిక సంపదకు యజమానులు కేవలం ప్రవక్తలు, సందేశహరులు మాత్రమే, వారిని అనుసరించడం వలనే ప్రతి ఒక్కరికి ఆ సంపదలో నుండి భాగం లభిస్తుంది. బక్రా అధ్యాయ ప్రారంభములోనే ఈ సూక్తులు గలవు,

ذٰلِکَ الۡکِتٰبُ لَا رَیۡبَ ۚۖ فِیۡہِ ۚ ہُدًی لِّلۡمُتَّقِیۡنَ ۝ الَّذِیۡنَ یُؤۡمِنُوۡنَ بِالۡغَیۡبِ وَیُقِیۡمُوۡنَ الصَّلٰوۃَ وَمِمَّا رَزَقۡنٰہُمۡ یُنۡفِقُوۡنَ ۝ وَالَّذِیۡنَ یُؤۡمِنُوۡنَ بِمَاۤ اُنۡزِلَ اِلَیۡکَ وَمَاۤ اُنۡزِلَ مِنۡ قَبۡلِکَ ۚ وَبِالۡاٰخِرَۃِ ہُمۡ یُوۡقِنُوۡنَ ۝ اُولٰٓئِکَ عَلٰی ہُدًی مِّنۡ رَّبِّہِمۡ ٭ وَاُولٰٓئِکَ ہُمُ الۡمُفۡلِحُوۡنَ ۝

అనువాదము: ఇది ఒక సమగ్ర గ్రంధము. ఇందులో సంశయము లేదు. ధర్మ నిష్ఠాపరులకు ఇది మార్గ దర్శకము. వారు నీకు ఉపదేశించబడిన సందేశమును విశ్వసింతురు. నీ కంటే పూర్వము ఉపదేశించిన సందేశమును కూడ విశ్వసింతురు. రానున్న సందేశము పట్ల వారికి దృడ విశ్వాసమున్నది. వారు తమ ప్రభువు ఉపదేశమును (నిశ్చయముగా) నమ్మినవారు. వారే జయము పొందెదరు.

ఇప్పుడు నిద్రలేచి నీ కండ్లు తెరచి చూడు మత భ్రష్టుడవైన మియాం అబ్దుల్ హఖీం, అల్లాహ్ తాలా ఈ సూక్తులలో తిర్మాణం చేసినాడు, మరియు దైవగ్రంధాలను, అతని ప్రవక్తలను విశ్వసించినప్పుడే విముక్తి లభిస్తుందనే నిబంధనను నిర్ణయించడం జరిగినది. దేవుని వాక్యంలో అంతరము, లోపములు ఉండవు. కావున అల్లాహ్ తాలా స్వయంగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణతో విముక్తిని అనుసంధానం చేసినప్పుడు. పటిష్ట ఆధారం గల ఈ సూక్తులను వీడి కేవలం అనుమానంతో కూడిన సిద్ధాంతం వైపు పరుగెత్తడం నమ్మక ద్రోహమే అవుతుంది. ఎవరి హృదయాలు దాంబిక వ్యాధితో కూడినవో వారే అనుమానముల వైపు పరుగిడుదురు.

(హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్, సంపుటి 22, పుట 133-136)

---

☆ ఇందులో సంజ్ఞ ఏమనగా మానవుడు నిజ ధర్మమును పాటించుచు సత్కర్మలు చేసినచో అల్లాహ్ తఆలా తరపున ఒక బహుమానము పొందును. ఇలాగే దైవ పద్ధతి ఏమనగా నిజ ధార్మికుడు తన కృషితో నడిచిన వరకు లేదా తన ప్రయత్నముతో అడుగు పెట్టిన వరకే నిలిచిపోడు, అతని కృషి శిఖరానికి చేరును, మానవ శక్తుల పని అంతమైపోవును. అప్పుడు దైవానుగ్రహములు అతని ఉనికిలో పని చేయును, దైవ మార్గదర్శనము అతన్ని ఎంతగా నడుపుననగా అతనికి విద్య, ఆచరణ, జ్ఞానములో తన కృషితో చేరలేనంత రవకు ప్రగతి ప్రసాధించును. ఈ విషయమునే మరో చోట అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. وَالَّذِیۡنَ جَاہَدُوۡا فِیۡنَا لَنَہۡدِیَنَّہُمۡ سُبُلَنَا అనగా మా మార్గములో కృషి చేసిన అనగా తమ శక్తిమేర సాధ్యమైనంత రవకు కృషి చేసిన వారిని అల్లాహ్ తఆలా కరుణ వారి చెయ్యిని పట్టుకొనును, వారితో సాధ్యపడని పనులను అతడు స్వయముగా చేసి చూపును. సమాప్తం

☆ అబ్దుల్ హకీం ఖాన్ పంక్తితో తెలిసినంత వరకు అతని దృష్టిలో ధర్మభ్రష్టత కొరకు ఒక సాకు ఒక వ్యక్తికి తన అభిప్రాయములో ఇస్లాం పట్ల దృఢమైన సాక్ష్యము లభించనిచో ఇస్లాంను వీడి కూడ అతడు మోక్షము పొంద వచ్చును. ఎందుకనగా ఇస్లాం సత్యముపై అతనికి పూర్తిగా సంతృప్తి కలుగలేదు. కాని ఎంత వరకు సాక్ష్యము ఇవ్వవలసి యుండెనో అతడు స్పష్టము చేయవలసి యుండెను. సమాప్తం

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం :-**

(03.7.2015 నాటి హుజూర్ గారి జుమా ప్రసంగం రంజాన్‌ను గూర్చి)

(3 భాగం)

మౌల్వి ఫజల్ దీన్ గారు ఈ సంఘటనను గుర్తు చేసినప్పుడల్లా మిర్జా గారు చాలా విచిత్ర స్వభావం గల వ్యక్తులు. ఒక వ్యక్తి వారి గౌరవాన్నే కాకుండ ప్రాణాన్ని తీయడానికి ప్రయత్నిస్తుంటే, ఆ ప్రయత్నాన్ని బలహీన పర్చుటకు కొన్ని ప్రశ్నలు అడుగుచుండగా వారు వెంటనే నేను అలాంటి ప్రశ్నలకు అనుమతి నివ్వను అని అడ్డు పడడం జరుగుతుంది. (సేకరణ : సీరతుల్ మహ్దీ భాగము 1, పుట 228-229, ఉల్లేఖనం సంఖ్య 248) ఇది శత్రుత్వాన్ని తగ్గించి క్షమాగుణం కాకుండ ఉపకారం తలపెట్టు స్వభావంనకు ఉదాహరణ. నేటి కాలంలో మనకు ఈ స్వభావం కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యునిలో లభించును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక చోట ఈ విధముగా ఉపదేశించిరి: "వల్ కాజిమీనల్ ఘైజ వల్ ఆఫీన అనిన్నాసి వల్లాహ్ యుహిబ్బుల్ ముహసినీన్" (ఆలె ఇమ్రాన్:135) అనగా స్వచ్ఛమైన విశ్వాసులు కోపాన్ని అణిచివేసుకుంటారు, మరియు దౌర్జన్యులను క్షమించివేస్తారు, మరియు చెడుకు సమాధానం చెడుతోనే ఇవ్వరు.

(మజ్‌మూఆ ఇష్తిహారాత్ సంపుటి 1, పుట 460, ప్రకటన నెం॥129, శీర్షిక ప్రభుత్వం శ్రద్ధ చూపు..... అనుబంధము)

మరల వారు జమాఅత్‌ను ఆదేశించుచు ఇలా తెల్పిరి: ఈ జమాఅత్ ఏర్పాటు చేయుటకు గల ప్రధాన ఉద్దేశము ఏమనగా వాక్కులు, చెవులు, కళ్ళు మొ॥ అన్ని అవయవాల నుండి దైవభీతి బహిర్గతము కావలెయును. విశ్వాసపు తేజస్సు ఆ అవయవాల లోన, బయట కనిపించ వలెయును. సద్గుణాలలో ఉన్నత స్థాయిని చేరుకొనవలెను, అనవసర కోపతాపాల నుండి పూర్తిగా విముక్తి పొందాలి. మరల ఇలా తెలిపిరి: జమాఅత్ సభ్యులలో నేటికి అనేకులలో కోప తాపాలు గలవు. చిన్న, చిన్న విషయాల పైనే అసూయ, ద్వేషాన్ని పెంచుకుంటారు. దాంతో పరస్పరం తగువులాడు కొంటారు. అలాంటి వ్యక్తులకు జమాఅత్‌లో ఎలాంటి స్థానం లేదు. ఒకరు తిట్టినచో ఎదురువారు నిశబ్దముగా, సమాధానం ఇవ్వకుండ ఓర్పుతో ఉండడంలో కలిగే ఇబ్బంది ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ప్రతి సమాజపు సంస్కరణ ప్రథమముగా ప్రవర్తనల ద్వారా జరుగుతుంది. అందుకే ప్రథమ దశలోనే సహనంను పాటించుతు క్రమశిక్షణను అలవర్చుకోవలెయును. అన్నింటి కన్న ఉత్తమమైన సంస్కరణ విధానం ఏమనగా ఎవరైన తిట్టుచున్నప్పుడు "ఓ అల్లాహ్ అతనికి సంస్కారం ప్రసాధించుము. మరియు అతని హృదయంలో గల ఈర్ష్యను దూరం చేయుము " అని ఆవేదనతో అతని కొరకు దు:ఆ చేయవలెను. ప్రపంచ చట్టం ఎలా ఉన్నదో అల్లాహ్ చట్టం కూడ అలాగే కలదు. ప్రపంచీకులు తమ చట్టంను వీడుటకు సిద్ధంగా లేనప్పుడు అల్లాహ్ తన చట్టంను ఎలా వదులుకోగలడు. కావున ఎప్పటి వరకు మీలో మార్పు చేకూరదో, అప్పటి వరకు అల్లాహ్ దృష్టిలో మీకు ఏ మాత్రం విలువ లేదని గ్రహించుము. దయా, కరుణ, సహనం, మరియు క్షమాగుణం లాంటి ఉన్నతమైన సుగుణాలు ఉండవలసిన చోట క్రూరత్వం ఉన్నచో అల్లాహు తాలా ఏ మాత్రం మిమ్ములను ఇష్టపడదు. ఒకవేళ మీరు ఆ సుంధరమైన సుగుణాలను అలవర్చుకొన్నచో అతి తొందరలో మీరు అతనికి చేరువగుదురు." (మల్ఫూజాత్ సంపుటి 7, పుట 127-128)

అల్లాహ్ తాలా మనకు ఈ రమజాన్‌లో ఒక వైపు తమ ఆరాధనల ప్రమాణమును పెంచుకొను, వాటిని శాశ్వతముగా అవలంభించు అనుగ్రహము మనకు కలిగించినట్లే మరో వైపు ఇతర ప్రవర్తనలు, హక్కుల ప్రమాణములను కూడ స్థాపించుచు వాటిని శాశ్వతముగా చేసుకొను అనుగ్రహము కలిగించుగాక! నేను చెప్పినట్లు ఈ విధముగానైనను జమాఅత్ సేవ చేయువారు మొదటగా గృహములలో కూడ, బయట కూడ తమ ఆదర్శములను నెలకొల్పవలసిన అవసరమున్నది.

దుఆల గురించి నేను మరల గుర్తు చేయుచున్నాను. రమజాన్ మొదటి ఖుత్బాలో కూడ చెప్పియుంటిని. క్లుప్తముగా మరల ప్రస్తావింతును. జమాఅత్ అభివృద్ధి, శత్రువుల కుట్రల నుండి సురక్షితముగా యుండుటకు చాలా దుఆలు చేయుము. ఈ రోజులలో తమ కొరకు దుఆ చేయుచున్నట్లే ఇస్లాం విజయము కొరకు కూడ చాలా దుఆలు చేయుము. అల్లాహ్ తాలా మనందరిని ఇందుకు అనుగ్రహించుగాక! (ఆమీన్)

మన దేవుడు ఇంతటి ప్రియమైన దేవుడు అయినప్పుడు ఏ త్యాగము చేసినను మనము అతని వద్దకు వెళ్ళవలసివచ్చినను అవసరం ఉన్నది. అతని దాసులం కావలసిన అవసరం ఉన్నది. ఈ పవిత్ర మాసములో లోపాలను కప్పిపుచ్చు, తప్పులను క్షమించు అల్లాహ్ తాలా వైపు పరుగెత్తవలసిన అవసరం ఉన్నది. అతని ముందు మోకరిల్లుటకు పూర్తి కృషి చేయవలసిన అవసరమున్నది. షైతాన్ ప్రతి కోణములో నిలిచి మనలను బంధించు ప్రయత్నంలో యున్నాడు. కావున అతన్ని ఎదురిస్తూ, అల్లాహ్ తాలా ఆశ్రయాన్ని పొందుతూ, అతని దాడి నుండి సురక్షితంగా ఉంటూ అతనిని విఫలం చేయాలి. అప్పుడే మనము రమజాన్‌తో నిజమైన ప్రయోజనాన్ని పొందగలము. నేను తెలిపినట్లు ఇందులోనే మన స్వప్రయేజనాలు మరియు జమాఅత్ ప్రయేజనాలు కలవు. జమాఅత్ అభ్యున్నత, సంస్కరణ, వైపే భక్తి మరియు సత్కార్యాములే జమాఅత్ అభివృద్ధికి మూలము. అల్లాహ్ తాలా సామిప్యాన్ని ఎంతగా మనము పొందగలిగితే అంతగానే అతని అనుగ్రహములను పొందతూ జమాఅత్ అభివృద్ధిలో భాగస్వాములము కాగలము.

నా అభివృద్ధి, విజయాలు దుఆల ద్వారానే కలుగునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినారని మనకు తెలుసు. కావున ఈ దుఆల రోజులలో పూర్తి ప్రయోజనాన్ని పొందుతూ అల్లాహ్ తాలా ముందు జమాఅత్ అభివృద్ధికై అత్యధికంగా మోకరిల్లాలి. మనము మన దుఆలను తమ వరకే, లేదా మన బంధువుల వరకే పరిమితం చేయకుండా విశాల దృక్పథంతో చేయవలసిన అవసరం ఉన్నది. అప్పుడే మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో చేరిన హక్కును నేర వేర్చగలము. మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో చేరు భాగ్యాన్ని ప్రసాధించి, అల్లాహ్ తాలా మన పై చేసిన ఉపకారానికి కృతజ్ఞత తెలిపిన వారమగుతాము. జమాఅత్‌లో చేరగానే బైఅత్ చేయగానే మన బాధ్యత తీరిపోలేదు. అహ్మదీ అగుట మాత్రమే సరిపోదు. జమాత్‌లో చేరుట ద్వారా అల్లాహ్ తాలా మనపై ఒక గొప్ప బాధ్యతను మోపినాడు. అదేమనగా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆల వైపు మన దృష్టిని మరల్చి, తద్వారానే మనము జమాత్ ప్రగతిలో సహాయకులం కాగలము. మనము బలహీనులము, నిస్సహాయులము, మన తప్పిదాలను, అసమర్థతలను ఒప్పుకొంటున్నాము. అయినను అల్లాహ్ తాలా మనపై ఒక మహోన్నతమైన బాధ్యత మెపినాడు అది అల్లాహ్ అనుగ్రహం లేనిదే సాధ్యము కాదు. కావున మనము దుఆల పట్ల చాలా శ్రద్ధ చూపాలి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఇదే అంశాన్ని గూర్చి మరొక చోట చాలా గొప్పగా తెల్పిరి. ఒక వేళ వాస్తవంగానే బలహీనులము, నిస్సహాయులము అయినచో మరియు మనకు అప్పగించబడిన కార్యము కూడా అత్యంత ముఖ్యమైనది, కష్టమైనది అయినచో సమస్య ఏమిటనగా అటువంటి కార్యాన్ని మనము ఎలా పూర్తి చేయగలము. ఒకవైపు ఆ కార్యము కూడా పరిపూర్ణతకై చాలా శక్తిని కోరుకుంటున్నది మరో వైపు మనం బలహీనులం, నిస్సహాయులుగా యున్నాము. కావున మనము ఈ రెండు విషయాలలో ఒక దానిని అంగీకరించవలసి వస్తుంది. లేదా మన రెండు ప్రకటనలలో ఒకటి తప్పని అంగీకరించవలసి వచ్చును. లేదా మనము బలహీనులము అనే ప్రకటన అవాస్తవగును మనము అంతటి వినయులము కాదు లేదా మనకు అప్పగించబడిన కార్యము కష్టమైనదను

(8వ పేజీలో చదువుము)

# జుమా ప్రసంగము

కావున అల్లాహ్ తాలా విశ్వాసులకు తెలుపునది ఏమనగా: ఎక్కడనైన మీరు షైతాన్‌ను అనుసరించుచున్నారా?, చిన్న చిన్న విషయాలను దిక్కరించుచు షైతాన్ అడుగుజాడలలో నడవడవం లేదు కదా? పెద్ద పెద్ద పాపములు చేసి షైతాన్‌ను అనుసరించడం లేదు కదా? అని తమపై ఎల్లవేళల దృష్టిని కేంద్రీకరించుకొవలెను.

కావున షైతాన్ దాడులను నుండి కేవలం రక్షించుకోవడమే గాకుండా, ఆ దాడులకు ధీటుగా సమాధానమునిచ్చు విధముగా ఒక పటిష్టమైన కార్యాచరణను గృహాలలోనే రూపొందించుకోవాలి. షైతాన్ ప్రేమను ప్రేమగా భావించి, దానిని మీలో ప్రవేశింప జేసుకొనకుము. అంతేగాకుండా అనుక్షణం క్షమాపణలు కోరుకుంటు అల్లాహ్ తాలా ఆశ్రయంనకు చేరుకొనుటకు ప్రతి అహ్మదీయుడు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలాయే మనకు షైతాన్ నుండి పూర్తి రక్షణను కల్పించును. కావున భ్రష్టుపట్టిన నేటి కాలంలో క్షమాపణలను వేడుకొనుచు మానవుడు అల్లాహ్ తాలా రక్షణలోకి వచ్చుటకు ప్రయత్నించవలెను. ఎందుకనగా పశ్చాత్తాపం వలనే మానవుడు చాలా సులువుగా అల్లాహ్ తాలా ఆశ్రయంలోకి చేరుకోవచ్చును.

అహ్మదీయ గృహస్తులలోని ప్రతి ఒక్కరు ప్రతి వారం కనీసం ఎం.టి.ఏ. ద్వారా జుమా ప్రసంగమునైన వినవలెననే ఒక దృఢ నిశ్చయమును, మరియు ప్రతి రోజు ఒక గంటపాటు ఎం.టి.ఏ. లోని ఇతర కార్యక్రమాలను చూడవలెననే సంకల్పమును తప్పకుండా ఏర్పర్చుకోవాలి. ఏ ఏ గృహాలలో ఈ ప్రణాళికను అనుసరించుచున్నారో, అల్లాహ్ తాలా అనుగ్రహం వారి వారి గృహాలలో కురుయుటను మనము చూస్తుంటాము. కుటుంబమంతయు ధర్మము వైపు ఆసక్తిని చూపించడం జరుగుతుంది. పిన్న వయస్కులు కూడ ధర్మమును నేర్చుకొనుచున్నారు. పెద్ద వయస్కులు కూడ ధర్మమును నేర్చుకొనుచున్నారు. ఈ విధానమును ఆచరించు వారికి ప్రాపంచిక ప్రయోజనాలతో పాటు షైతాన్ నుండి విముక్తి కూడ లభించును.

ఏ విధముగానైతే పిల్లవాడు తల్లిని అనుసరించునో అదే విధముగా ఎలాంటి సందేహాలకు చోటు ఇవ్వకుండా అల్లాహ్ తాలా ఆదేశాలను ఆచరించుము, పవిత్ర ఖుర్‌ఆన్ భోధనలు దైవభీతి యొక్క ఉన్నతమైన స్థానం వరకు చేరవేయును. వాటిని ఆలకించుటకు శ్రద్ధ చూపుము, వాటికి అను గుణంగా తమను తాము చక్కదిద్దుకొనుము.

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 20 మే 2016 ( 20 హజ్రత్ 1395 హి.ష) తేదీన మస్జిద్ నాసిర్, గోటన్ బర్గ్, స్వీడన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ اِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيکَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَ رَسُوْلُهُ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔ اِيَّاکَ نَعْبُدُ وَ اِيَّاکَ نَسْتَعِيْنُ۔

اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَ لَا الضَّآلِّيْنَ۔

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَتَّبِعُوْا خُطُوٰتِ الشَّيْطٰنِ۔ وَمَنْ يَّتَّبِعْ خُطُوٰتِ الشَّيْطٰنِ فَاِنَّهٗ يَاْمُرُ بِالْفَحْشَآءِ وَالْمُنْكَرِ۔ وَلَوْلَا فَضْلُ اللّٰهِ عَلَيْكُمْ وَرَحْمَتُهٗ مَا زَكٰى مِنْكُمْ مِّنْ اَحَدٍ اَبَدًا وَّلٰكِنَّ اللّٰهَ يُزَكِّيْ مَنْ يَّشَآءُ۔ وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ۔ (النور:22)

అనువాదం :“ ఓ విశ్వాసులారా! షైతాన్ అడుగు జాడలో నడవకుము, షైతాన్ అడుగు జాడలో నడుచువారు షైతాన్ పాపముల, అయిష్ట విషయాల ఆజ్ఞలను ఇచ్చునని తెలుసుకొనవలెను. అల్లాహ్ అనుగ్రహము, కనికరము మీపై లేనిచో ఎన్నటికి మీలో నుండి ఎవరు పవిత్రులుగా ఉండరు. కాని అల్లాహ్ కోరు వానిని పవిత్రునిగా చేయును. అల్లాహ్ అధికముగా ప్రార్ధనలను వినువాడు, సర్వజ్ఞుడు.

అల్లాహ్ తాలా ఈ సూక్తిలోనే కాకుండా అనేక సూక్తులలో మానవ జాతిని షైతాను అడుగు జాడలలో నడవకుము, దానిని నుండి తమను తాము కాపాడుకొనుము అని హెచ్చరించడమైనది. షైతాన్ అల్లాహ్ యొక్క అవిధేయుడైనందు వలనే ఈ విధముగా ఆదేశించడమైనది. అల్లాహ్ తాలా ఆదేశాలకు భిన్నంగా నడుచుకుంటుంది, దానిలో తిరుగుబాటు తత్వం గలదు. అల్లాహ్ తాలా పట్ల అవిధేయతను ప్రదర్శించు షైతాన్, అల్లాహ్ ఆదేశాలకు భిన్నంగా నడుచుకొను షైతాన్ తనను అనుసరించే వారికి కూడ తాను అనుసరించుచున్న విధానాన్నే నేర్పును. ఫలితంగా షైతాన్ నరకంలో ఇంధనంగా మారడమేగాకా తనను అనుసరించుచున్న వారిని కూడ నరకానికి ఇంధనంగా బలిచేయును. నిన్ను అనుసరించు వారందరిని నేను నరకంలో వేయుదును, నరకమే వారి స్థావరం అగునని అల్లాహ్ తాలా షైతాన్‌కు విడమర్చి చెప్పెను. వాటిని వివరించి, అల్లాహ్ తాలా మరల ఈ విధముగా తెలుపెను. షైతాన్ మీ ప్రమాదకరమైన శత్రువని తెలపిన కూడ మీకు అర్ధం కావడం లేదా? అందుకే ఆ శత్రువు నుండి దూరముండుము.

కొందరు ఏ విధముగా ఉన్నారనగా వారికి ధర్మము గూర్చి ఏ మాత్రం చింతన లేదు. పైగా వారికి స్వర్గం, నరకం అనే వాటి పట్ల ఏ మాత్రం అవగాహణ లేదు. వారికి దేవుని పైనే విశ్వాసం లేదు. అటువంటి వారికి ధార్మిక విషయాలు అర్ధం కావు. వారు కూడ అర్ధం చేసుకొనుటకు ప్రయత్నించరు. ఒకవేళ ఈ దేశస్తులలో ఎవరైన ఇస్లాం గూర్చి తెలుసుకున్నచో వారు కేవలం నామమాత్రముగా, పఠణ పరంగానే తెలుసుకొందురు. అదికూడ మాకు ధర్మము గూర్చి, ఇస్లాం గూర్చి తెలుసునని చెప్పుకోవడం కోసం తెలుసుకొందురు. వాస్తవానికి వారి విజ్ఞానం కేవలం పుస్తకాల వరకే, నామమాత్రనికే పరిమితమై ఉంటుంది. మరి కొందరు పవిత్ర ఖుర్‌ఆన్‌లో లోపాలుగాని, సమాజానికి భిన్నమైన బోధనలు గాని ఏమైన ఉన్నాయా? అనే కోణంతో పఠించెదరు. ఈ విధముగా ఇస్లాంను గూర్చి వివరములు సేకరించెదరు. కాని ఆ బోధనలతో, అందులో గల శ్రేష్టలతో ఎలాంటి ప్రయోజనం పొందరు. వారు షైతాన్ చేతిలో నుండి బయటపడుటకు, దేవునిని అన్వేషించుటకు శ్రద్ధచూపరు. ఇలాంటి వారే షైతాన్‌ను అనుసరించువారు. కాని వీరిలో కొందరు విశ్వాసులమని ప్రకటించు కొనుచు షైతాన్ అడుగు జాడలో నడుచువారు కూడ గలరు. లేదా అవివేకంతో కొన్ని దుష్కార్యములు చేపట్టి లేదా అల్లాహ్ తాలా ఒడిలోకి చేరుటకు పూర్తిగా ప్రయత్నించనందున షైతాన్ అడుగు జాడలో నడుచెదరు లేదా నడుచువారగుదురు. అందువలనే అల్లాహ్ తాలా ఈ సూక్తిలో షైతాన్ అడుగుజాడలో నడవకుము అని హెచ్చరించుచున్నాడు. అంతేగాకా విశ్వాసులకు మేము విశ్వసించినాము, ఇస్లాంను స్వీకరించినాము కావున మేము ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని మీరు భావించకుడు అని జాగ్రత తెలుపుచున్నాడు, మేము షైతాన్ దాడుల నుండి బయట పడినాము, షైతాన్ ను అనుసరించడం లేదని వారు భావించెదరు. అలా భావించకుము. ఎందుకనగా గతంలో వలే నేడు కూడ మీకు షైతాన్‌తో అంతే ప్రమాదం గలదు. ఏ విధముగానైతే ఒక అవిశ్వాసి షైతాన్ చేతికి చిక్కునో అదే విధముగా ఒక విశ్వాసి కూడ షైతాన్ చేతికి అతి సునాయాసంగా చిక్కు అవకాశం గలదని అల్లాహ్ తాలా తెలుపుచున్నాడు. ఈ విధముగా అతడు అవిశ్వాసిగా కూడ మారవచ్చును. అందువలనే విశ్వాసులందరు తమను తాము షైతాన్ నుండి రక్షించుకొనుటకు ఎల్లప్పుడు అల్లాహ్ తాలా

సహాయంను ఆర్జించవలెను.

మానవులను మోసం చేయు, వారిలో అధికులను నా అనుసరణలో నడిపించుకునే అవకాశంను కల్పించినచో నేను వారిని అనేక విధాలుగా, అనేక మార్గాల ద్వారా ప్రథమ దినము నుండే ఆదము సంతానంను సత్కార్యముల నుండి దూరం చేయుచు వారిని మార్గ భ్రష్టులను చేయుదునని అనుమతి పొందినది. అంతేగాకుండా అనేకులు నన్నే అనుసరించెదరని చాలెంజ్ కూడ చేసినది. కావున పై విధముగానే మనము ప్రతి రోజు ప్రపంచములో చూస్తూనే ఉన్నాము. అంతేగాకా విశ్వాసిగా ప్రకటించుకునే వారు కూడ షైతాన్ అడుగుజాడలలో నడుచుచున్నారు. కాని వాస్తవానికి ఈ విషయంలో అల్లాహ్ తాలా ఎన్నో జాగ్రతలు నేర్పెను. ఎన్నో సార్లు హెచ్చరించెను. ఉదా॥ పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పెను,"వమన్ యక్తులు మోమినన్ ముత అమ్మిదన్ ఫజాఉహు జహన్నమ్" (అన్నిసా:94). ఎవరైన ఒకరు ఒక విశ్వాసిని పొరపాటున కూడ హతమార్చినచో అందుకు ప్రతిఫలంగా అతడు నరకంనకు ఇంధనమగును. కాని నేడు ముస్లిం ప్రపంచములో ఏమి జరుగుచున్నది?, పరస్పరం ఒకరినొకరు హతమార్చుకుంటు షైతాన్ అడుగు జాడలోనే నడుచుచున్నారు. అంతేగాకుండా అనవసరమైన ఉగ్రవాద దాడులతో సమూహాలకు సమూహాలుగా సాధారణ జనులను హతమార్చుచున్నారు. ఇవన్నియు షైతాన్ పనులే. నరకంనకు తీసుకవెళ్ళు పనులే. వాస్తవానికి ఇవన్నియు షైతాన్ ప్రలోభాలకు బానిసలుగా మారి స్వర్గం సాధించవలెననే ఉద్దేశముతో చేయుచున్న పనులే. ఒకవైపు షైతాన్ ఈ పనులు చేసినచో స్వర్గంను పొందుదరని భోధించుచున్నది. కాని అల్లాహ్ తాలా ఈ పనులు చేసినచో స్వర్గంనకు బదులు నరకంనకు వెళ్ళెదరని తెలుపుచున్నాడు. ఎందుకనగా మీరు షైతాన్ అడుగుజాడలోనే నడుచున్నారు.

కావున అల్లాహ్ తాలా విశ్వాసులకు తెలుపునది ఏమనగా: ఎక్కడనైన మీరు షైతాన్‌ను అనుసరించుచున్నారా?, చిన్న చిన్న విషయాలను ధిక్కరించుచు షైతాన్ అడుగుజాడలలో నడవడవం లేదు కదా? పెద్ద పెద్ద పాపములు చేసి షైతాన్‌ను అనుసరించడం లేదు కదా? అని తమపై ఎల్లవేళల దృష్టిని కేంద్రీకరించుకోవలెను. నేను తెల్పినట్లు కేవలం ఉగ్ర దాడులు చేయువారే, హత్యలు చేయువారే షైతాన్‌ను అనుసరించు చున్నారని భావించకూడదు. ఎందుకనగా మానవుడు చిన్న చిన్న దైవాదేశాలను పాటించకుండా ఉన్నచో షైతాన్ వైపే మ్రొగ్గు చూపుచున్నాడని అర్ధం. అందుకే చాలా జాగ్రతలు పాటించవలెను. ఒక స్వచ్ఛమైన విశ్వాసిగా మారుటకు చాలా జాగ్రతలు తీసుకోవలసి యుండును. షైతాన్ ప్రలోభాలకు గురి చేయు విధానాన్ని, షైతాన్ మానవునిపై దాడులు చేయు విధానాన్ని సాధారణ మానవుడు అర్ధం చేసుకోలేడు. లేదా షైతాన్ మానవున్ని ప్రలోభాలకు గురి చేయునప్పుడు, చెడు వైపు ప్రోత్సహించునప్పుడు, అల్లాహ్ తాలా ఆదేశాలకు అవిధేయులుగా మార్చునప్పుడు, మీరు అవిధేయతను చూపుమని, అల్లాహ్ నుండి దూరం ఉండుమని, ఈ ఈ చెడులను ఆచరించుమని బాహటంగా ప్రోత్సహించదు. అది కేవలం సత్కార్యములనే మాయలో పడవేసి చెడులవైపు దారి మళ్ళించును. అల్లాహ్ ఆదేశానుసారం నడుచుకోకుండా ఆదామ్‌ను దూరం చేసినపుడు కూడ షైతాన్ సత్కార్యముల వేష దారణ ధరించి వచ్చెను.

చెడులు ఏ విధముగా వ్యాపించును, ఈ చెడులు ఏ విధముగా అంచలంచలుగా వ్యాపించుచు ఒక పెద్ద భాగాన్నే ఆవహించును అనే విషయాలను గూర్చియే నేను పఠించిన సూక్తిలో వివరించడమైనది. మానవుడు షైతాన్‌ను అనుసరించు చున్నప్పుడు, ఒక అడుగు తదుపరి మరో అడుగు వేస్తున్నచో చెడులను వ్యాపింప జేయుచున్నారని అర్ధం. ప్రారంభములో ఒక చెడు చాలా సాధారణంగానే కనిపించుతుంది. లేదా ఈ చెడు నాకు గాని, నా సమాజానికి గాని ఏ విధముగా నష్టమును కల్గిస్తుందని మానవుడు భావించును. కాని ఇది ఒకరి నుండి మరొకరి ద్వారా సమాజ మంతయు వ్యాపించినప్పుడు లేదా అనేకులు ఈ చెడులను చేయుచున్నప్పుడు లేదా చెడు జరుగుచున్నప్పుడు దానిని నివారించకుండా చూస్తున్నప్పుడు, లేదా సమాజానికి భయపడి అది చెడు అని చెప్పలేనప్పుడు, లేదా చెడును గూర్చి చర్చించినచో ప్రజలు ఏమి అంటారో అని మనోధైర్యం కోల్పోయినప్పుడు, నిశబ్దముగా నునపుడు, స్వాతంత్రము పేరుతో సమాజంలో చెడు పేరుక పోయినను, ప్రభుత్వం కూడ అలాంటి వారికి వెన్ను దన్నుగా ఉన్నప్పుడు, ఈ చెడులు వ్యాపించు చున్నాయని అర్ధం.

ఉదా॥ ఈ సమాజపు ప్రజలకు బాహ్యంగా చెడుగా కనిపించు అతి చిన్న అంశం పరదా, పరదా వలన మహిళల హక్కులు నేల రాలునని వారు భావించెదరు. ఈ సమాజంలో పరదాకు వ్యతిరేకంగా విచ్చలవిడిగా సంభాషించు కోవడంను చూస్తూంటాము. వారి దృష్టిలో ఇలా చర్చించుకోవడం తప్పుకాదు. అందువలనే వారు పరదా విషయంలో శాసనపరమైన ఆదేశ అవసరం ఉండకూడదని వాదించెదరు. కొందరు యువతులు ఇతరులు ఏవిధముగా భావించుకొందురో అనే భావన వలన, స్నేహితులు ఇష్టపడుదురో, లేదో అని, లేక పాఠశాలలో, కళాశాలలో తోటి విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఏమనుకొంటారో అని మనోధైర్యం కోల్పోవడం వలన పరదాను పాటించుటలో నిర్లక్ష్యం వహించెదరు. ఇది చాలా చిన్న విషయం, నీవు ఈ ఆదేశాన్ని పాటించనంత మాత్రమున నీ శీలానికి వచ్చు నష్టం ఏమిటని, సమాజంలో ఇతరులతో మాటలు పడడం కన్న పరదాను, చున్ని, స్కార్ఫ్‌ను వీడుము, పర్వాలేదు, నీకు ఏమి కాదని, ఇతర పనులన్ని నీవు ఇస్లాం బోధనలకు అనుగుణంగానే ఆచరించుచున్నావు కదా ? అని షైతాన్ వారిని ప్రోత్సహించును. కాని ఆ సమయంలో పరదాను వీడు మహిళలకు, యువతులకు ఈ ఆదేశంను గూర్చి పవిత్ర ఖుర్ఆన్‌లో గలదనే విషయం జ్ఞప్తికి రాదు. మహిళల గౌరవం పరదా పరమైన దుస్తువులలోనే గలదు. మరియు మహిళల గౌరవ మర్యాదలు పర పురుషుల నుండి దూరం ఉండుటలోనే గలదు. పరదాపై అభ్యంతరం వ్యక్తం చేయు పురుషులకు మా ఇష్టాను గుణంగా మేము నడుచు కొనుచున్నాము, మా పరదాలను వీడుమని మా స్వాతంత్రమును హరించే హక్కు మీకు ఎక్కడిదని, మాకు నచ్చిన దుస్తులు ధరించే హక్కు మాకు గలదని నోటిని మూయించే సరైన సమాధానం నిచ్చు అహ్మదీయ మహిళలు, యువతులు కూడ అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేడు కూడ ఈ సమాజంలో గలరు. కాని కొన్ని ప్రాంతాలలో అహ్మదీయులై యుండి కూడ నేటి సమాజంలో పరదా పాటించడం, చున్ని వేసుకోవడం, స్కార్ఫ్‌ను ధరించడంను కష్టముగా భావించి, అవమానంగా భావించేవారు కూడ గలరు, అల్లాహ్ తాలా ఆదేశాన్ని పాటించకపోవుటలో బిడియం పడవలెను కాని అతని ఆదేశాన్ని పాటించుటలో బిడియం పడకూడదని తల్లి దండ్రులు వారి పిల్లలకు బాల్యం నుండే నేర్పవలెను.

లేనిచో ఈ విధముగానే యువకులలో స్వాతంత్రపు సమాజం వలన అనేక చెడులు వారికి తెలియకుండానే వారిలో ప్రవేశించును. యువత ఒక సారి చెడుకు అలావాటు పడినచో నెమ్మదిగా వారిలో ఒక్కొక్క చెడు చోటు చేసుకొనుచు పోవును. ఆ విధముగా వారు చెడుకు అలవాటు పడిపోవుదురు.

కావున షైతాన్ దాడుల నుండి కేవలం రక్షించుకోవడమే గాకుండా, ఆ దాడులకు ధీటుగా సమాధానం నిచ్చు విధముగా ఒక పటిష్టమైన కార్యచరణను గృహాలలోనే రూపొందించుకోవాలి. షైతాన్ ప్రేమను ప్రేమగా భావించి, దానిని మీలో ప్రవేశింప జేసుకొనకుము. అంతేగాకుండా అనుక్షణం క్షమాపణలు కోరుకుంటు అల్లాహ్ తాలా ఆశ్రయంనకు చేరుకోనుటకు ప్రతి అహ్మదీయుడు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలాయే మనకు షైతాన్ నుండి పూర్తి రక్షణను కల్పించును. కావున భ్రష్టుపట్టిన నేటి కాలంలో క్షమాపణలను వేడుకొనుచు మానవుడు అల్లాహ్ తాలా రక్షణలోకి వచ్చుటకు ప్రయత్నించవలెను. ఎందుకనగా పశ్చాత్తాపం వలనే మానవుడు చాలా సులువుగా అల్లాహ్ తాలా ఆశ్రయంలోకి చేరుకోవచ్చును.

ఏ మానవుడు కూడ తెలిసి తెలిసి పాపములు చేయవలెనని తలచడు. తనకు నష్టము వాటిల్లుతుందని తెలిసి కూడ మానవుడు అదే పనిని ఆచరించడం ప్రకృతి విరుద్ధచర్య. ఒక స్వచ్ఛమైన విశ్వాసునికి అల్లాహ్ తాలా ఏది మంచిది? ఏది చేడ్డది? అని ముందుగానే వివరించి తెలుపడం జరగినది. కావున అల్లాహ్ తాలా బోధనలను అనుసరంచి ఏవి సత్కార్యములు, ఏవి దుష్కార్యములు అని గ్రహించి సత్కార్యములను ఆచరించుటకు, దుష్కార్యముల నుండి దూరముండుటకు మానవుడు ఎల్లవేళల ప్రయత్నించాలి. అల్లాహ్ తాలా ఆశ్రయంలో ఉన్నంత వరకు, అతని రక్షణలో ఉన్నంత వరకు ఎలాంటి నష్టమును చేకూర్చలేనని షైతాన్‌కు ముందు నుండే తెలుసు. అందువలనే షైతాన్ సురక్షితంగా ఉన్న మానవున్ని ఆ రక్షణ వలయం నుండి బయటకు

తీసుకవచ్చి తనను అనుసరించునట్లుగా కుట్రలు పన్నును. అల్లాహ్ తాలా రక్షణ వలయం నుండి బయటకు తీసుక వచ్చుటకు షైతాన్ ముందుగా సత్కార్యపు ప్రలోభాలు చూపుతు ఒక విశ్వాసిని బయటకు తీసుక వచ్చును. లేదా సత్కార్యముల ఆశను చూపి ఒక విశ్వాసుడిని అల్లాహ్ తాలా ఆశ్రయం నుండి బయటకు తీసుకవచ్చును. కొన్ని సందర్భాలలో సత్కార్యముల పేరుతో, మరి కొన్ని సందర్భాలలో మానవత దృక్పథం పేరుతో, మరి కొన్ని సందర్భాలలో ఇతరులకు సహాయం చేయు పేరుతో స్త్రీ, పురుషుల మధ్య పరిచయాలను పెంచుతుంది. ఆ పరిచయాలే తరువాతి కాలంలో చెడు కార్యకలాపాలకు దారి తీయును. అందువలనే ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహ యజమాని లేని సమయంలో ఆయా గృహాలకు వెళ్ళుటను కూడ వారించిరి. అందుకు గల కారణంను వారు (స) ఈ విధముగా తెల్పరి: నరాలలో రక్తం ప్రవహించినట్లు మానవుని శరీరంలో కూడ షైతాన్ ప్రవహించును. (సునన్ తిర్మిజి, కితాబ్ ర్రిజా, బాబ్ మా జాఆ ఫీ కరాయత దుఖూలు అలల్ ముఘీబాత్ హదీస్ నం: 1172) ఈ ఆదేశంలో ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక న్యాయబద్ధమైన ఉపదేశంనిచ్చిరి. అది ఏమిటనగా అన్యులు స్వాతంత్రముగా కలుసుకోకూడదు. ఎందుకనగా తద్వారా షైతాన్ తన దుష్ప్రభావంను చూపుటకు అవకాశం లభిస్తుంది.

స్వేచ్ఛ పేరుతో యువతి, యువకులు ఏకాంతంలో కలుసుకోవడం, కలిసి మెలిసి తిరగడంను ఇచట తప్పుగా భావించరు, కావున నేటి ఈ సమాజంలో తమను తాము రక్షించుకొనుటకు అహ్మదీయులందరు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసుకోవలెను.

కేవలం తెలివి తక్కువ యువతి, యువకుల వలనే చెడులు వ్యాపించడం లేదు, కొంత మంది వివాహితులు స్వేచ్ఛ, స్నేహం పేరున ఒకరి గృహాలకు మరొకరు ఎలాంటి అడ్డు అదుపు లేకుండా వస్తూ, పోతూ ఉండడం వలన కూడ చెడులు వ్యాపించుచున్నాయి. తద్వారా కుటుంబాలకు కుటుంబాలే కూలి పోవుచున్నాయి. అందువలనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు కల్పించి, వారి ద్వారా మనకు ఇస్లాం బోధనల వాస్తవాలను వివరింపజేసి మనపై చాలా ఉపకారం చేసినాడు. కావున అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలను ఏ విధముగా కూడ అనుమానించకుండా వాటిని తూచ తప్పక పాటించాలి.

నేటి కాలంలో చెడులను ప్రేరేపించుటలో టీ.వీలు, ఇంటర్నెట్‌లు ముందంజలో ఉన్నాయి, అనేకుల గృహాలను మనము పరిశీలించినచో చిన్నల నుండి పెద్దల వరకు ఉదయం సమయానుసారం ఫజర్ నమాజ్‌ను సలుపలేకపోవుటకు కారణం చూసినచో వారు అర్థరాత్రి వరకు టీ.వీలు చూస్తూండడం లేదా ఇంటర్నెట్‌పై కూర్చొని ఉండడమని తెలుస్తుంది. వాటి ప్రసారాలను చూస్తూనే ఉంటారు. అందువలన వారు ప్రా:త కాలమునే నిద్రలేవడం జరుగదు. పైగా ఇటువంటి వారికి కనీసం ఉదయం నమాజ్‌కు మేల్కొనాలి అనే ఆలోచన కూడ రాదు. ఈ రెండు సాధానాలు మానవున్ని ఎంత బద్ధకస్తున్ని చేస్తున్నాయంటే, కేవలం ఒకటి, రెండు సార్లు నమాజ్‌లను వృధా కావడమే గాకా అర్థరాత్రి వరకు ప్రసారాలను చూడడం, ఇంటర్నెట్‌ను వాడడం వారికొక వ్యసనంగా మారడం వలన ప్రతి రోజు వారి నమాజ్‌లు వృధా అవుతూనే ఉన్నాయి. వారు ఉదయం నమాజ్ కొరకు మేల్కొనలేక పోవుచున్నారు. ఇలాంటి వారికి ఉదయం మేల్కొనడం కష్టతరం అవుతుంది. మరికొందరు ఫజర్ నమాజ్‌కు ఏమాత్రం ప్రాధాన్యత నివ్వని వారు కూడ యున్నారు.

ఇస్లాం మూల స్థంభాలలో నమాజ్ ఒక్కటి. దానిని క్రమం తప్పకుండా అన్ని వేళలలో సల్పవలెను. యుద్ధ సమయాలలో, బాధలలో, అనారోగ్యముగా ఉన్నాకూడ తప్పక చదువవలెను. అవసరమైనచో కూర్చొని సలుపవలసి వచ్చినను, పడుకొని సలుపవలసి వచ్చినను తప్పకుండా సలుపవలెను. యుద్ధ సమయాలలో, ప్రయాణంలో నమాజ్ యొక్క రకాతులను తగ్గించి చదువుకొనుము. మొత్తమునకు తప్పకుండా నమాజ్‌ను సలుపవలెను. సాధారణ వేళలలో పురుషులందరు సామూహికంగా మస్జిద్‌లలో, మహిళలు నిర్ణీత సమయానికి నమాజ్‌లను తప్పకుండా సలుపవలెను. కాని షైతాన్ ఒక ప్రపంచపు కార్యపు ఆశను చూపి ప్రజలను నమాజ్ నుండి దూరం చేయుచున్నది, అదియే గాకా అనేక ప్రసారాలపై కార్యక్రమాలు చూపు ఇంటర్నెట్‌యే కాకుండా అప్లికేషన్స్, ఫోన్ లేదా ఐపాడ్ లాంటి మొ॥ సాధనాల ద్వారా షైతాన్ చెడులలో పాల్గొనునట్లు చేస్తుంది. వాటి ద్వారా ముందుగా ఆకర్షించుకొనుటకు మంచి మంచి ప్రోగ్రాములను చూపించడం జరుగుతుంది. ఆ తరువాత చెడు ప్రోగ్రాములు, మానవ విలువలను దూరం చేయు కార్యక్రమాలను చూపించడం జరుగుతుంది. అనేక గృహాలలో అశాంతి నెలకొనుటకు గల కారణం, పురుషులు పనులను వీడి అర్ధ రాత్రుల వరకు టీ.వీ.లో, ఇంటర్నెట్‌లో పనికిమాలిన కార్యక్రమాలను చూస్తూ ఉండడం, భార్య, పిల్లల హక్కులను నెరవేర్చక పోవడం. ఫలితంగా ఆయా గృహాలలోని బాలబాలికలు కూడ వారి వలే తయారు అవుతున్నారు. వారు కూడ అదే విధముగా ఆచరించడం నేర్చుకొనుచున్నారు. అందుకే అహ్మదీయ గృహస్తులు ఈ వ్యాధులన్నింటి నుండి తమను తాము రక్షించుకొనుటకు ప్రయత్నించ వలెను.

ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు విశ్వాసులను షైతాన్ భారి నుండి రక్షించవలెనన్న అవేధన అధికంగా ఉండేది. అందుకే షైతాన్ భారి నుండి రక్షించుటకు వారు (స) వారి అనుచరులకు దు:ఆలు నేర్పించేవారు, ఆ దు:ఆలు చాలా సంక్షిప్తముగా అర్థవంతముగా ఉండేవి. ఒక అనుచరుడు ఈ విధముగా ఉల్లేఖించెను. వారు (స) మాకు ఈ దు:ఆను నేర్పించిరి. ఓ అల్లాహ్! మా హృదయాలలో ప్రేమను పుట్టించుము, మమ్ము సంస్కరించుము, మమ్ము క్షేమంగా చూడుము, మమ్ము అంధాకారం నుండి వెలుగులోకి తీసుక రమ్ము, మమ్ము అంతర్గత, బహిర్గత వాంచనల నుండి రక్షించుము. మా కొరకు మా చెవులలో, మా కన్నులలో, మా భార్య, పిల్లలలో శుభములను ప్రసాధించుము. మాపై నీ కరుణను పదే పదే కురుపించుము. నిశ్చయముగా నీవే ప్రాయశ్చిత్తంను స్వీకరించువాడవు, మరియు పదే పదే అనుగ్రహములను కురుపించువాడవు, మమ్ము నీ బహుమానములపై కృతజ్ఞతలు తెలుపువారిగా, మరియు వాటి ద్వారా శ్రేయస్సును పొందువారిగా, మా దు:ఆలను స్వీకరించుటకు అర్హులను చేయుము. ఓ అల్లాహ్! మాపై నీ అనుగ్రహములను పరిపూర్ణం చేయుము.

(సునన్ అబూదావూద్, కితాబుస్వాలాత్, బాబుత్తషహ్హుద్ హదీస్ 969)

ప్రపంచపు చెడు ఉత్సాహాల నుండి కాపాడుటకు, మరియు అన్ని రకాల చెడుల నుండి రక్షించుటకు, షైతాన్ దాడుల నుండి రక్షింపబడుటకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మనకు నేర్పిన దు:ఆ ఇది.

నేడు కూడ ప్రపంచములో విహారయాత్రల పేరుతో అనేక రకాల చెడు కార్యక్రమాలకు తెర లేపు చున్నారు. కావున ఎప్పుడైతే మానవుడు చెవులలో, కండ్లలలో శుభములు వర్షింపుమని దు:ఆ చేయునో, మరియు శాంతిని పొందుటకు, అంధకారం నుండి ఉషోదయం వైపు వచ్చుటకు దు:ఆ చేయునో, భార్య హక్కులను నెరవేర్చుటకు దు:ఆ చేయునో, సంతానము మొత్తము కంటికి చల్లదనం నిచ్చునట్లు తీర్చిదిద్దుమని దు:ఆ చేయునో అప్పుడే చెడుల నుండి, కామ వాంచల నుండి మానవుడు స్వయంగా దూరం కాగలడు. ఈ విధముగా షైతాన్ భారి నుండి ఒక కుటుంబము నంతయు ఒక విశ్వాసి కాపాడినవాడగును.

కావున మనం ప్రయాణించుచున్న ఈ యుగంలో కేవలం ఇది ఒక దేశ పరిస్థితియే గాకుండా ప్రపంచ దేశాల పరిస్థితులన్నియు ఈ విధముగానే యున్నవి. మీడియా కూడ మనలను పరస్పరం సామీప్యులను చేసినది, దురదృష్టం ఏమిటనగా సత్కార్యములో మనలను సామీప్యులను చేయకుండా షైతాన్ అడుగు జాడలలో నడుచుటకై సామీప్యులను చేసినది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రతి అహ్మదీయుడు అనుక్షణం తనను తాను పరిశీలించుకోవలసిన అవసరం ఎంతైన గలదు. అల్లాహ్ తాలా మనకు ఎం.టి.ఏ ను అనుగ్రహించెను, అల్లాహ్ తాలా మన ఆధ్యాత్మిక విజ్ఞాన వికాసాలకై ఒక వెబ్‌సైట్‌ను కూడ అనుగ్రహించినాడు. ఒకవేళ మనము మన శ్రద్ధను వీటిపై మళ్ళించినచో మన శ్రద్ధ ఎల్లప్పుడు వీటిపైనే యుండును. వీటి ద్వార మనము అల్లాహ్ తాలా సామీప్యంను పొందు వారమగుదుము. మరియు షైతాన్ నుండి రక్షించబడిన వారమగుదుము.

ఆనందము కొరకు కొద్ది సమయం కార్యక్రమాలను చూడదలచినచో తల్లిదండ్రులు బాధ్యత వహిస్తు తమ పిల్లలకు సంస్కార వంతమైన కార్యక్రమాలను దగ్గరుండి చూపించాలి. ఎప్పుడైతే సంస్కార రహిత

కార్యక్రమాలు, మానవీయ విలువలకు అతీతమైన కార్యక్రమాలు వచ్చునో వెంటనే పిల్లలను వాటి నుండి దూరం ఉండునట్లు జాగ్రత్త పడాలి. అవి కేవలం సంస్కారహీనతను, దుష్కార్యములను నేర్పించడమే గాకుండా అల్లాహ్ తాలా నుండి దూరం చేయును. కావున అహ్మదీయ గృహస్తులలోని ప్రతి ఒక్కరు ప్రతి వారం కనీసం ఎం.టి.ఏ. ద్వారా జుమా ప్రసంగమునైన వినవలెననే ఒక దృఢ నిశ్చయమును, మరియు ప్రతి రోజు ఒక గంటపాటు ఎం.టి.ఏ. లోని ఇతర కార్యక్రమాలను చూడవలెననే సంకల్పమును తప్పకుండా ఏర్పర్చుకోవాలి. ఏ ఏ గృహాలలో ఈ ప్రణాళికను అనుసరించు చున్నారో, అల్లాహ్ తాలా అనుగ్రహం వారి వారి గృహాలలో కురుయుటను మనము చూస్తుంటాము. కుటుంబమంతయు ధర్మము వైపు ఆసక్తిని చూపించడం జరుగుతుంది. చిన్న వయస్కులు కూడ ధర్మమును నేర్చుకొనుచున్నారు. పెద్ద వయస్కులు కూడ ధర్మమును నేర్చుకొనుచున్నారు. ఈ విధానమును ఆచరించు వారికి ప్రాపంచిక ప్రయోజనాలతో పాటు షైతాన్ నుండి విముక్తి కూడ లభించును. అల్లాహ్ తాలా అనుగ్రహమును పొందుటకై ఆసక్తిని కనబర్చెదరు. వారి గృహాలలో శాంతి నెలకొనును. అంతేగాకా ఆయా గృహాలలో ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలాతో చేసిన దు:ఆల శుభములు కూడ వారికి లభించును.

ఒక తల్లి "నా కుమారుడు 17 సంవత్సారాల వరకు మంచిగానే ఉండేవాడు, నమాజ్‌ను సమయాను కూలంగా చదువేవాడు, జమాఅత్ కార్యక్రమాలలో ముందుండేవాడు, కాని పెరిగి పెద్దవాడైన తరువాత కొద్దిగా స్వాతంత్రము లభించినందున అతని మిత్రుల కారణంగా ధర్మము నుండియే దూరమైనాడు" అని తన ఆవేదనను వ్యక్త పర్చుచు నాకు లేఖ వ్రాసినది. ఒక వయస్సుకు చేరుకున్న తరువాత పిల్లలపై పరిసరాల ప్రభావం తప్పకుండా పడుతుందనడం కూడ వాస్తవమే. కాని తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ వారికి మంచి చెడులను గూర్చి విడమర్చి చెప్పనిచో, గృహ పరిసరాలను ధార్మిక భావాలతో నింపనిచో ఇలాంటి పరిస్థితులే ఎదురవును. నేను తెల్పినట్లు నేటి కాలంలో అల్లాహ్ తాలా ప్రపంచ పరంగా ఒకవేళ ఆనందపు సామాగ్రిని ఏర్పాటు చేసినను వాటిలోనే క్రమ శిక్షణకు అనుగుణమైన సామాగ్రిని కూడ ఏర్పాటు చేసినాడు. ఒకవేళ వీరందరు ఏకమై వాటిని తిలకించినచో, వాటి నుండి ప్రయోజనంను పొందినచో, పిల్లలకు వారి గృహాలలో ఒక ప్రాధాన్యత గలదనే భావన కల్గినచో పిల్లలు ఏనాడు కూడ గృహాలను వీడి బయటకు వెళ్ళుటకు, చెడు సహవాసాలు చేయుటకు ప్రయత్నంచరు. అలాంటి వారికి బయట ఎలాంటి ప్రశాంతత లభించదు, కేవలం వారి గృహాలలోనే వారికి మనశ్శాంతి లభిస్తుంది.

పిల్లలను మస్జిద్‌కు పంపించడం, వారి వారి సంస్థ కార్యక్రమాలలో పాల్గొనునట్లు చేయడం కూడ తల్లిదండ్రుల బాధ్యతయే,

ఇచట నేను ఉపశాఖల వారికి, జమాఅత్ వ్యవస్థ బాధ్యులకు తెలుపునది ఏమనగా, ప్రత్యేకించి ఉపశాఖల వారు వారి, వారి సభ్యుల క్రమ శిక్షణకు తగిన చర్యలు తీసుకోవలెను. చాలా ఉపశాఖలు గలవు కావున చాలా సునాయసంగా వారిని క్రమ శిక్షణలో పెంచవచ్చును. యువకుల ఉపశాఖ యువకులను, మహిళల ఉపశాఖ మహిళలను సంరక్షించు కోవచ్చును. ప్రత్యేకించి బాలలను, యువకులను పురుషుల సంస్థ, బాలికలను, యువతులను మహిళల సంస్థలు సంరక్షించుకోవలసిన అవసరం ఎంతైన గలదు. అందరిని జమాఅత్ వ్యవస్థతో పటిష్ఠంగా ఉండునట్లు తీర్చిదిద్దుట ఉపశాఖల అధికారుల బాధ్యత. యువకుల సంస్థ ఒక బృందంను ఏర్పాటు చేసి పరిపరి విధాల మనస్తత్వం గల వారందరని తమ సంస్థతో అనుసంధానం అవునట్లు చూసుకోవలెను.

కాని సాధారణంగా యువతుల సంస్థలో చాలా ఫిర్యాదులు వెల్లువెత్తున్నాయి, 15 సంవత్సరాల వయస్సు దాటిన వారందరు లజ్‌నా సంస్థలో చేరడం వలన అందులో వయస్సు అధికంగా ఉన్నవారు యువతులతో ప్రవర్తించే విధానం వలన వారు ధర్మము నుండి దూరం వెళ్ళకున్నను ధార్మిక కార్యక్రమాలకు దూరంగా ఉండుటకు కారణమగుచున్నారు. అందుకే బాధ్యత గల మహిళ సభ్యులందరు తమ ప్రవర్తనను యువతుల మనస్తత్వంను గెలుచుకొనునట్లుగా, సంస్థతో అనుబంధము పటిష్టం చేసుకొనునట్లుగా, మస్జిద్‌తో, జమాఅత్‌తో అనుబంధము పెంచుకొనునట్లుగా ప్రేమతో వ్యవహరించవలెను. లేనిచో షైతాన్ ఎప్పుడు, ఎక్కడ అవకాశం దొరకుతుందోనని, ఎవరు బలహీనతలకు గురి అవుచున్నారో, ఎవరికి వారి అధికారులతో తగువు ఏర్పడుతుందో, ఎవరు తన పన్నాగాలకు బలి అవుతారోనని ఎదురు చూస్తూ వారిని ఏ విధముగా తన అధీనంలోకి తీసుక రావాలని ప్రయత్నాలు కొనసాగిస్తూనే యుంటుంది.

మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినాము. ఎందుకనగా ఈ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో షైతాన్‌ది చివరి యుద్ధము. కాని మనము మన ఆచరణల ద్వారా, అధికారుల వ్యవహార శైలి వలన మన పిల్లలను, యువకులను షైతాన్ అభిమానంను చూపించి తన ఆధినంలోకి తీసుకున్నచో షైతాన్‌కు అవకాశంను కల్పించినవార మగుదుము. ఇలాంటి అధికారులు పురుషులైనను, మహిళలైనను వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సహాయకులు కాకుండా షైతాన్‌కు సహకరించిన వారిగా భావించబడుదురు. కావున ప్రతి అధికారుడు ముందుగా తనను తాను షైతాన్ దాడుల నుండి రక్షించుకొనుటకు, మరియు జమాఅత్ సభ్యులను కూడ రక్షించుటకు ప్రయత్నించవలెను.

కావున అల్లాహ్ తాలా మనపై కురిపించిన అనుగ్రహమును మనము అర్థం చేసుకోవలసి యున్నది. అల్లాహ్ తాలా ప్రీతిని అర్థం చేసుకోవలసి యున్నది. వివేకం గల ప్రతి ఒక్క అహ్మదీ యువకులు, యువతులు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా వారు అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యము పొందుట, అహ్మదీ గృహములలో జన్మించుట అల్లాహ్ తాలా అనుగ్రహం మరియు ఉపకారంగా భావించవలెను. ఏ మసీహ్ మౌవూద్ అవతరణను గూర్చి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు శుభవార్తను అందించినారో ఆ మసీహ్ మౌవూద్‌ను స్వీకరించు భాగ్యము మనకు లభించినది. వారే షైతాన్‌ను ఓడించవలసినది. అందువలనే తమ కన్న పెద్ద వారి, అధికారుల, పండితుల వ్యవహారశైలి తమను జమాఅత్ వ్యవస్థ నుండి దూరం చేయునట్లు గాకుండా షైతాన్‌ను ఓడించుటలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి సహాయకులుగా నిలుచునట్లు ఉండవలెను. అందుకొరకు అల్లాహ్ తాలాతో దు:ఆ చేయవలెను. నేను ఆలకించువాడిని, వివేకవంతుడిని మరియు పూర్తి జ్ఞానమును కల్గి యున్నవాడినని అల్లాహ్ తాలా తెలియజేయడం జరుగుతున్నది. మీలో షైతాన్ దాడులను గూర్చి ఎంత భయం గలదో నాకు తెలుసు, ఆయా దాడుల నుండి తమను తాము రక్షించుకొనుటకు మీ వంతుగా ఎంత వరకు ప్రయత్నములు చేయుచున్నారో నేను ఎరుగుదును, అందుకే నేను మీ దు:ఆలను తప్పకుండా ఆలకించెదను, కావున మీరు దు:ఆ చేయగలరు. దు:ఆ పై ప్రభావం చూపు పరిసరాల నుండి, మానవుడు షైతాన్‌కు లోంగు స్థితుల నుండి కూడ దూరముండుము. అంతేగాకా దు:ఆలతో పాటు తమలో కూడ పరివర్తనమును తెచ్చుకొనుము. షైతాన్ దాడుల నుండి రక్షించుకొనుటకు నీవు ఎల్లప్పుడు దు:ఆలు చేయుము.

అదే విధముగా ఎవరికైతే ధార్మిక బాధ్యతలను ప్రత్యేకించి అప్పగించ బడినవో, మరియు జమాఅత్ సభ్యుల శిక్షణ, వారికి మార్గదర్శనం చేయు బాధ్యతలు అప్పగించ బడినవో వారందరు తమ వాక్కులను, ఆచరణలను అల్లాహ్ తాలా ప్రీతి కనుగుణంగా నడుచుకోవలెను. అంతేగాకుండా అల్లాహ్ తాలాతో ప్రత్యేకంచి ఓ అల్లాహ్ ! మా వలన ఏ ఒక్కరు కూడ షైతాన్ ఒడిలో పడకుండా చూడమని, ఏ విధముగా కూడ ఏ ఒక్కరు షైతాన్ అడుగు జాడలో నడవకూడదని దు:ఆ చేయవలెను. ఇలా ప్రత్యేకించి చేయు దు:ఆలనే నేను ఆలకించెదనని, మరియు మీకు, మరియు ఎవరిపైనేతే షైతాన్ దాడులు చేయుటకు ప్రయత్నించునో వారందరికి మార్గదర్శనం చేయుదునని తద్వారా మీరందరు కాపాడబడుదురని అలా కాకుండా అల్లాహ్ తాలా సహాయ సహకారాలు లేకుండా మీరు షైతాన్ దాడుల నుండి రక్షించుకోలేరని అల్లాహ్ తాలా తెలుపుచున్నాడు. కావున మీరు అతని సహాయ సహకారముల కొరకు అన్వేషించుము.

నేను తెల్పినట్లు షైతాన్ అల్లాహ్ తాలాతో ఒకవేళ బలవంతగా నీవు నన్ను అడ్డుకోకుండా ఉన్నచో, నాకు అవకాశం ఇచ్చినచో నేను మానవ జాతిని ప్రలోభాలకు గురి చేయుదునని అందుకోసం నేను నా శాయశక్తుల తో ప్రయత్నించెదనని విన్నవించుకొనెను. ఆ ప్రయత్నంలో షైతాన్ ఎంత దూరం వరకు వెళ్ళుతుందో చూడుము, ఒక విశ్వాసిని ఒకవైపు వీడినను, దైవప్రసన్నత పొందిన భక్తులను కూడ అది చివరి నిమిషం వరకు తన ఆధీనంలోకి తెచ్చుకొనుటకు ప్రయత్నం చేస్తున్నది. చివరికి ఆ మహాపురుషులు చనిపోతూ కూడ ఏదైన తప్పుడు పని చేసినచో బాగుండును తద్వారా అతడు నా ఆధీనంలోకి వచ్చునని షైతాన్ భావించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక సమావేశంలో ఒకరు ఒక స్వప్నంను గూర్చి తెల్పిరి: దాంతో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ స్వప్నంను అంతయు వినిన తదుపరి ఈ స్వప్నం ఒక అద్భుత విషయంతో ముగుస్తున్నదని తెల్పిరి.

షైతాన్ మానవున్ని అనేక రకాల వేషాధారణలో మోసం చేయుటకు ప్రయత్నించును. కాని నీ ముగింపు చాలా ఉత్తమముగా ఉంటుందని అర్థము అవుచున్నది. ఎందుకనగా నీ స్వప్నం ఒక అద్భుత ప్రాంతంలో ముగిసినది. ఏ వ్యక్తి అయితే స్వప్నంను వినిపించెనో, అతని స్వప్నం చివరికి ఒక చోట షైతాన్ దాడి చేసినను దాని నుండి రక్షించబడినట్లు యుండెను. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇలా తెల్పిరి; షైతాన్ దాడుల నుండి ఒకవేళ మానవుడు రక్షించబడుటకు ప్రయత్నించినచో అతడు తప్పకుండా రక్షించబడును. లేదా దేవుని అనుగ్రహం ఉన్నచో అతడు కాపాడబడును. మరల వారు ఒక సాధువును గూర్చి ఇలా తెల్పిరి: ఆ సాధువు మరణ దశకు చేరుకున్నప్పుడు అతని నోటి వెంట ఉచ్చరించ బడిన పదాలు "ఇప్పుడు కాదు" "ఇప్పుడు కాదు". ఆ సాధువుకు సమీపంలో ఉన్న ఒక శిష్యుడు చాలా ఆశ్చర్యమునకు గురి అయ్యెను. ఆ సాధువు మరణించిన తదుపరి రాత్రింభవళ్ళు ఆ శిష్యుడు "ఇప్పుడు కాదు" "ఇప్పుడు కాదు" లోని రహస్యం ఏమిటని రోధించుచు దు:ఆ చేయసాగెను, చివరికి ఒక రాత్రి ఆ సాధువు స్వప్నంలో కనిపించగా మీరు "ఇప్పుడు కాదు" "ఇప్పుడు కాదు" అని ఎందుకన్నారు, ఆ చివరి పదాలలోని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించెను. అందుకు ఆ సాధువు షైతాన్ చివరి క్షణాలలో మానవునిపై దాడి చేయును. అతని తేజస్సు అయిన విశ్వాసంను లాగుకొనును. అందుకే అది తన ఆచారం ప్రకారం నా వద్దకు చేరుకున్నది. నన్ను ధర్మము నుండి దూరం చేసి మత భ్రష్టున్ని చేయాలని ప్రయత్నించినది. నేను దానిని దాడి చేయకుండా అడ్డుకున్నందుకు అది నీవు నా చేతిలో నుండి జారిపోయినావని అనసాగెను. అందుకు నేను "ఇప్పుడే కాదు" "ఇప్పుడే కాదు" అని సమాధానం ఇచ్చితినెను. అనగా ఎప్పటి వరకైతే నేను మరణించనో అప్పటి వరకు నాకు సంతృప్తి కలుగదు. (సేకరణ: మల్ఫూజాత్, సంపుటి 5; పుట 306, ఎడిషన్ 1985) నీ ప్రలోభాలకు నేను లొంగకపోయినను, నా ప్రాణం ఉన్నంత వరకు నీవు నీ ప్రయత్నం కొనసాగించెదవు, అందుకే ఎప్పటి వరకైతే నా ప్రాణం నా నుండి వేరు కాదో అప్పటి వరకు నేను నీ నుండి విముక్తిని పొందినానని భావించలేనని అర్థం.

కావున ఇది ఒక సాధువు యొక్క ప్రమాణము. దీనిని వారు మన ముందు ఒక ఉదాహారణగా నిలిపిరి. దీనిని బట్టి మనకు తెలియునది ఏమనగా షైతాన్ ఏవిధముగా సాధవులను కూడ ప్రలోభాలకు గురి చేసి వారిని నరకంనకు ఇంధనంగా మార్చవలెనని ప్రయత్నం కొనసాగించును. కావున ప్రతి విశ్వాసికి ఇదొక చాలా ప్రమాదకరమైన పరీక్ష సమయం. సాధారణ మానవుడు నిర్లక్ష్యం వహించిన క్షణాలలోనే షైతాన్ ఆధీనంలోకి వెళ్ళును. అందుకే క్షమాపణలు, పశ్చాత్తాపంను వేడుకొంటు ఉండవలెను.

షైతాన్ మానవునిపై దాడులు చేయు విషయమును మరొక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెలిపిరి,

"మానవున్ని మార్గభ్రష్టున్ని చేయడానికి, అతని కర్మలన్నింటిని వృధా చేయించుటకు షైతాన్ అనుక్షణం అవకాశం కోసం ఎదురు చూస్తూనే ఉంటుంది. అంతేగాకా సత్కార్యములలో పొరపాట్లు జరుగునట్లు మానవున్ని వ్యవహరింప జేస్తుంది. ఏదో ఒక విధమైన తగాదను సృష్టించుటకు ప్రయత్నిస్తుంది". ఏ విధముగా ఉదా॥ "నమాజ్ సల్పుటకు ప్రయత్నించగా అందులో కూడా కల్పితాలను కల్పించుటకు ప్రయత్నించును". మానవుడు నమాజ్ సల్పుట సత్కార్యమే అయినను షైతాన్ అతని హృదయంలో పరి పరి విధాల ఆలోచనలను కల్గింపజేస్తుంది. తద్వారా మానవుడు శ్రద్ధతో నమాజ్‌ను సల్పకుండా ఒక అవరోధమును ఏర్పాటు చేస్తుంది. అంతే గాకుండా "నమాజ్ చదువించు వారిని కూడ ఇలాంటి కష్టాలకు గురి చేస్తుంది. అందుకే దాని దాడుల నుండి ఎప్పుడు కూడా నిర్లక్ష్య ధోరణిని వహించకూడదు. ఎందుకనగా దాని దాడులు దుష్టులు, దుర్మార్గులపై బహిరంగముగానే యుండును, కాని షైతాన్ భక్తులపై అంతర్గతంగా దాడులు నిర్వహించును". దుష్టులు, దుర్మార్గులు ప్రపంచ సాధనలోనే లీనమై ఉన్నందున, ధర్మము నుండి దూరం ఉన్నందున ఒక విధముగా "వారు షైతాన్ ఆధినంలోనే యున్నట్లు. అందుకే వారిపై షైతాన్ బహిరంగముగా దాడులు నిర్వహించును. కాని సత్కార్యములు ఆచరించు వారిపై, దైవభక్తులపై మాటు వేసి, అవకాశం లభించగానే దాడులు చేస్తుంది". మరల వారు (అ) ఇలా తెల్పిరి: "అల్లాహ్ తాలా అనుగ్రహం కల్గినవారు, షైతాన్ యొక్క అతి సూక్ష్మకరమైన అల్లరుల గూర్చి పూర్తి అవగాహన కల్గిన వారు ఆయా దాడుల నుండి రక్షించబడుటకు అల్లాహ్ తాలాతో దు:ఆలు చేయుదురు. కాని బలహీనులు, లోపాలు గలవారు అప్పుడప్పుడు ఆ దాడులకు బలి అవుతుంటారు". (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 426, ఎడిషన్ 1985) అందుకే ప్రతి విశ్వాసి షైతాన్ యొక్క ప్రతి పన్నాగం నుండి కాపాడమని ఎల్లప్పుడు అల్లాహ్ తాలాతో దు:ఆ చేస్తూ యుండాలి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రాయశ్చితం వైపు ఆసక్తిని కల్పించుచు ఒక చోట ఇలా తెల్పిరి:

"మానవుడు అన్ని రకాల పాపాల నుండి అవి బహిర్గతమైనవే అయినను, అంతర్గతమైనవే అయినను, వాటి అవగాహణ యున్నను, లేకున్నను, చేతులు, కాళ్ళు, నాలుక, ముక్కు, కన్నులు వీటన్నింటికి సంబంధించినవే అయినను ఆయా పాపముల నుండి ఎల్లప్పుడు ప్రాయశ్చిత్తం చేసుకొను ఏర్పాటును అల్లాహ్ తాలా కల్పించినాడు. మరల ఇలా తెలిపిరి: నేడు మనము హజ్రత్ ఆదమ్ (అ) దు:ఆను అధికంగా పఠించవలెను. "రబ్బనా జలమ్‌నా అన్‌ఫుసనా వ ఇల్లం తఘ్‌ఫిర్‌లనా వ తర్‌హంనా లనకూనన్న మనల్ ఖాసిరీన్" అనగా ఓ మా సంరక్షకుడా! మేము మా ప్రాణాలపై దౌర్జన్యం చేసుకున్నాము, ఒక వేళ నీవు మమ్ములను క్షమించనిచో మరియు మాపై నీ కరుణను చూపించనిచో మేము నష్టమును పొందెదము".

మరొకచోట మనలను ఉద్దేశించి ఇలా ఉపదేశించిరి:

"ప్రియులారా! అల్లాహ్ తాలా ఆదేశాలను చిన్న చూపు చూడకుము, నేటి తత్వవేత్తల విషం మీపై ప్రభావం చూపకూడదు, ఒక బాలుని వలే అతని ఆదేశములను అనుసరించుము, నమాజ్‌ను సల్పుము, నమాజ్‌ను సల్పుము, అది శక్తులన్నింటికి మూలం, నీవు నమాజ్ సలుపుటకు నిలబడినచో కేవలం మొక్కుబడి చెల్లించినట్లు నమాజ్ సలుపకుము ఏ విధముగానైతే బాహ్యంగా వజూ చేసుకుందురో అదే విధముగా అంతరాత్మకు కూడ వజూ చేయుము. మరియు అన్యారాధపు ఆలోచనల నుండి మీ అవయవాలను పరిశుభ్రము చేసుకొనుము". బాహ్యంగా నీ అవయవాలను కడుగుకున్నట్లు నీ హృదయమును మరియు అంతరంగిక అవయవాలను అన్ని రకాల అన్యారాధనల నుండి కూడ పరిశుభ్ర పర్చుకొనుము. "ఆ తరువాత నీవు ఆ రెండు వజూలతో నమాజ్ కొరకు నిలబడుము. మరియు నమాజ్‌లో అధికంగా దు:ఆలు చేయుము. దు:ఖించుటను, రోధించుటను అలవర్చుకొనుము, తద్వారా నీవు కరుణించబడుదువు. సత్యమును అవలంభించుము, సత్యమును అవలంభించుము, అతడు ఎల్లప్పుడు మిమ్ములను పరిశీలించుచూనే యున్నాడు", అన్ని విషయాలలో సత్యమును అవలంభించుము. ప్రతి అంశంలో అల్లాహ్ తాలా నన్ను చూచుచున్నాడని నీవు భావించుకొనుము, "మీ హృదయాలు ఎలా ఉన్నాయని అతడు మిమ్ములను పరిశీలించుచున్నాడు, మానవుడు అతడిని కూడ మోసం చేయగలడా? అతని ఎదుట కూడ మోసకారి తనం చెల్లునా? తన దుష్ట కర్మలను ఆ స్థాయికి చేరవేయు వ్యక్తిని మించిన దురదుష్ట వంతుడు మరొకడు గలడా? అతని దృష్టిలో దైవమే లేదను స్థాయికి చేరినచో అతడు త్వరగా నాశనమగును. అల్లాహ్ తాలాకు ఇలాంటి వారిని గూర్చిన చింతన ఏమాత్రం ఉండదు." మరల ఇలా తెలిపిరి: " ప్రియులారా! ఈ ప్రపంచపు పసలేని వాధనలే ఒక పెద్ద షైతాన్, ఈ ప్రపంచపు అప్రయోజనపు తత్వమే ఒక ఇబ్లీస్'', కేవలం తత్వం, లాజిక్‌లు మొదలగునవన్ని షైతాన్ వేషాలు, "వాటిని అనుసరించినచో విశ్వాసపు కాంతి మందగించును" కేవలం తత్వం, వాధోపవాధలపై నడిచినచో విశ్వాసపు కాంతి మందగించును. "వైశమ్యాలు ఏర్పడును. చివరికి నాస్తికత్వం వరకు చేరును, కావున వాటి నుండి నిన్ను నీవు రక్షించుకొనుము, పేద, నిస్సహాయకుల తత్వంను కల్గి యుండుము, ఏ విధముగానైతే పిల్లవాడు తల్లిని అనుసరించునో అదే విధముగా ఎలాంటి సందేహాలకు చోటు ఇవ్వకుండా అల్లాహ్ తాలా ఆదేశాలను ఆచరించుము, పవిత్ర ఖుర్‌ఆన్ భోధనలు దైవభీతి యొక్క ఉన్నతమైన స్థానం వరకు చేరవేయును. వాటిని ఆలకించుటకు శ్రద్ధ చూపుము, వాటికి అను గుణంగా తమను తాము చక్కదిద్దుకొనుము".

(ఇజాలే అవ్‌హాం, రూహాని ఖజాయిన్, సంపుటి 3, పుట 549)

అల్లాహ్ తాలా మనందరిని షైతాన్ అడుగు జాడల నుండి కాపాడును గాకా! అల్లాహ్ తాలా సన్నిధిలో మోకరిల్లుచూ, అతని ఆదేశాలను పాటించు శక్తిని ప్రసాధించును గాకా! పవిత్ర ఖుర్‌ఆన్ భోధనలకు అణుగుణంగా నడుచుకొను స్థోమతను ఇచ్చును గాకా! షైతాన్‌ను ఓడించిన తన అవతారుణ్ణి స్వీకరించు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు చేకూర్చినందున మనము అతనికి ఎల్లప్పుడు కృతజ్ఞులమై ఉందుము గాకా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తో చేసిన బైఅత్ వాగ్దానాలను నెరవేర్చుతు షైతాన్ దాడులను తిప్పికొట్టుచు, దానిని అపజయం చేయువారిలో చేరు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు ప్రసాధించును గాకా! అల్లాహ్ తాలా మనకు ఈ అవకాశంను కల్పించును గాకా! (ఆమీన్) ¤¤¤

**EDITOR**
SYED RASOOL NIYAZ
**SUB EDITOR:** MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly **BADAR** Qadian
బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 23 June 2016 Issue No.16

**MANAGER**
NAWAB AHMAD
Mobile. : (+91) 94170-20616
Tel : (+91)-1872-224757
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

*(2వ పేజి తరువాయి భాగం)*

ప్రకటన అవాస్తవమగును లేదా ఇవి రెండూ సరియైనవే అయినచో అల్లాహ్ తాలా మన కృషియే కాకుండా మరి ఏదైనా విధానాన్ని నెలకొల్పినాడని అంగీకరించవలసి వచ్చును.

ఇవి అల్లాహ్ వాక్కులు. మనకు అప్పగించబడిన కార్యము ఖచ్చితంగా పూర్తి అగునని వాగ్దానం కలదు. మరియు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపిన లక్ష్యము నెరవేరవలెను, ఖచ్చితంగా నెరవేర్చును. ఇస్లాం అహ్మదియ్యత్ ప్రపంచముపై విజయం సాధించునని అనుటలో నాకు ఎలాంటి సందేహం లేదు. కావున దానిని పొందుటకు అల్లాహ్ తాలా మనకు దుఆలు చేయుటను నేర్పినాడు.

ఆ దుఆ ఏమనగా! ఓ అల్లాహ్ మా కృషియే లక్ష్యమును నేరవేర్చదు. మేము బలహీనులము. నిస్సహాయులము. కార్యము చాలా గొప్పది. కేవలం మా కృషియే దానిని పూర్తి చేయలేదు. అయితే నీ ఆజ్ఞ ప్రకారం మేము ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నాము. ఆ కార్యములు సాధ్యమగుటకే నీ అనుగ్రహం ద్వారా రహస్య మార్గాలను బహిర్గతం చేసి ఏ లక్ష్యముకైతె నీవు వాటిని నియమించినావో అందుకు మాకు సహాయంగా నిలుపుము వాస్తవముగా మనకు అల్లాహ్ తాలా భౌతిక విధానాన్ని తెల్పినాడు కాని ప్రపంచాన్ని జయించు విధానం మరొకటి కలదు. కాని ఈ విజయాలను పొందేందుకు మన హృదయంలో ఒక కలత, చింత ఖచ్చితంగా ఉండాలి. ఆ కలత మన హృదయాలలో నుండి వ్యక్తం కావాలి.

హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధములో రాళ్ళను విసిరిన ఉదాహరణనే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్హు ఉదాహరించినారు. దీనినే అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను مَا رَمَيْتَ اِذْ رَمَيْتَ وَلٰكِنَّ اللّٰهَ رَمٰى (అధ్యాయము అల్ అన్ఫాల్ : సూక్తి: 18) నీవు రాళ్ళు విసిరినది నీవు కాదు. వాస్తవముగా అల్లాహ్ తాలా రాళ్ళను విసిరినాడు. నీవు విసిరిన రాళ్ళు కొద్ది దూరంలోనే పడ్డాయి. కాని అల్లాహ్ తాలా ఇట్లు తెలిపెను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేయి ఎత్తి రాళ్ళు విసరగానే మేము సుడిగాలుల్ని పంపినందువల్ల అది కోట్ల కొద్ది, మిలియన్ల కొద్ది అవిశ్వాసుల కళ్ళలో కుమ్మరించింది. ఫలితంగా వారు చూడలేక పోయిరి, దాడి చేయలేక పోయిరి. వాస్తవంగా ఆ పిడికిలి రాళ్ళలోనే అల్లాహ్ ప్రకృతి శక్తి కలదు. కావున మన పరిస్థితి బదర్ యుద్ధములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విసిరిన పిడికెడు రాళ్ళ వంటిదే. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విసిరిన రాళ్ళే అవిశ్వాసులను గ్రుడ్డి వారిగా చేయలేదు. కాని అల్లాహ్ తాలా సుడిగాలి రూపంలో విసిరిన రాళ్ళు వారిని గ్రుడ్డి వారిగా చేశాయి.

కావున మన కంటే గొప్ప శక్తి ఏదో ఈ ఘన కార్యాన్ని చేస్తున్నదని. దీనికి ఉత్తమ ఫలితాన్నిస్తుందని మనం అంగీకరించాలి. ఈ ఉత్తమ ఫలితానికై, ఇస్లాంను ఇతర ధర్మాల పై విజేతగా నిలుపుటకై మరో రకమైన సాధనాలు సృష్టించబడ్డాయని మనం అంగీకరించాలి. ప్రపంచముపై ఇస్లాంను జయింపచేయు ప్రాకరణము, ఆయుధము ఏమనగా! అల్లాహ్ తాలా అనుగ్రహన్ని ఆకర్షించుకొను సాధనాలు దుఆలు. ఇవి అల్లాహ్ తాలా అనుగ్రహం తోనే అసాధ్యమైన కార్యాలను కూడ సుసాధ్యం చేస్తాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపినట్లు ! ఈ సాధనమే ప్రపంచమంతయు జయింప చేస్తుంది.

అల్లాహ్ తాలా ఈ దుఆల రోజులను మనకై సమకూర్చినాడు. అతను ఇస్లాం, అహ్మదియ్యత్ విజయానికి త్వరగా అవకాశాలను సమకూర్చుమని నిరంతరం దుఆలు చేయాలన్న విషయాన్ని విస్మరించ కూడదు. మనము ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పిడికెడు రాళ్ళము కావాలి. అల్లాహ్ తాలా వాటి సహాయానికై కోట్ల కొలది రాళ్లను విసిరి అవిశ్వాసులను ఓడించినాడు. అల్లాహ్ తాలా మన బలహీనతలను దూరం చేసి, మన తప్పిదాలను, అలసత్వాన్ని దాచి పెట్టి కేవలం తన అనుగ్రహంతోనే మన లక్ష్యాన్ని చేరుకొను సామాగ్రిని సృష్టించు గాకా! మన బలహీనత, అలసత్వం వల్ల అల్లాహ్ తాలా ఘనత మరుగున పడరాదు. మన అలసత్వం ఇతరులను ఆనందపెట్టునదై ఉండరాదు. అల్లాహ్ తాలా స్వయంగా తన అనుగ్రహం ఘనత గౌరవ ప్రదర్శనకై మన బలహీన హస్తాలకు శక్తినిచ్చు గాక!

(సేకరణ : ఖుత్బాతె మహ్మూద్ – సంపుటి 18 పుట 509–11)

కావున దుఆల వైపు మనము అధిక శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది. మనము బలహీనులము, శక్తిహీనులము, కాని పని అధికముగా ఉన్నది. ఈ రోజులలో చాలా ఎక్కువ దుఆలు చేయవలెను. తమ కొరకు కూడా, ఒకరు మరొకరి కొరకు కూడ, జమాఅత్ అభివృద్ధి కొరకు కూడ. శత్రువు అసఫలము, ఓటమి కొరకు కూడ. అల్లాహ్ తాలా వైభవము, గొప్పతనము బహిర్గతమగుటకు కూడ, ప్రపంచము నేడు దైవ ఉనికిని నిరాకరించుచు పోవుచున్నది. అల్లాహ్ తాలాను గుర్తించును గాక! అల్లాహ్ తాలా మన పాపములను, బలహీనతలను క్షమించుగాక! (ఆమీన్)

☼☼☼

## వార్షిక ఇజ్తిమా మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, అత్ఫాలుల్ అహ్మదియ్య భారత్ 2016

సయ్యద్నా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ అమోదముతో ఖుద్దాముల్ అహ్మదియ్య భారత్ 47వ అత్ఫాలుల్ అహ్మదియ్య భారత్ 37వ వార్షిక ఇజ్తిమా 15,16,17 అక్టోబర్ 2016 తేదీలలో ఖాదియాన్ దారుల్ అమాన్‌లో అంగరంగ వైభవముగా నిర్వహించబడును. యువకులు, బాలలందరు ఈ జాతీయ ఇజ్తిమాలో పాల్గొనుటకు ఇప్పటి నుండే సన్నాహాలు మొదలు పెట్టగలరు. ఈ ఇజ్తామాలో ఖాయిద్లు తప్పక పాల్గొనవలెను. యువకులు, బాలలను ఈ ఇజ్తిమాలో పాల్గొనుటకు గట్టిగా ఖాయిద్లు ప్రోత్సహించగలరు. ఈ ఇజ్తిమాలో పాల్గొని దీని ఆధ్యాత్మిక ప్రయోజనములను పొందుటకు అల్లాహ్ తఆలా మనందరికి అనుగ్రహించుగాక! ఆమీన్.

వార్షిక ఇజ్తిమా 2016 కమిటీ అధ్యక్షులు

ప్రో॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz